అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 211 | 10-09-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుద ర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు.

వార్త 2లో

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి



- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

2లో



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ ఉన్నారు.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



# ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

# కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత

హైదరాబాద్,

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.



2వ పేజీలో

# గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్

గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శిం చారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బల వుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు.



# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

2వ పేజీలో

టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

# ఎసిబికి చిక్కిన మహిళా టౌన్ ప్లానింగ్ అధికారి

భారీగా లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,

హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణి హారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు- తెలిసింది.

# ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

- ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఎసిబి
- గవర్నర్ అనుమతి కోరే అవకాశం

2 లో..

# 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర

సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు- చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.



# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

## మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి

## కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

## నిరుద్యోగులకు సమాధానం

## చెప్పాలన్న హరీష్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు- అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యూయేషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు.హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇఃూ పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ-జీపీఎస్సీ తనకు నోటీ-సులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.

# ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

## ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఎసిబి

## గవర్నర్ అనుమతి కోరే అవకాశం

హైదరాబాద్,

ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

## హైకోర్టు తీర్పు

## ఓ గుణపాఠం కావాలి

## నిరుద్యోగులకు న్యాయం చేయాలి

## హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళు ,, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

## వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

## రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

## 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్

## సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి


ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ ప్రక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

## తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ

## వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి




నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉదయం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగా ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ-పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి.

# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

## అప్రమత్తంగా ఉండాలని వైద్యులహెచ్చరిక

**ఏలూరు,**

వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్‌ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

# బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర,**

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

## వరుసగా మంత్రుల రాజీనామాలు

## ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా

## దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్దమైనట్లు వార్తలు

**ఖాట్మాండు,**

బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు- చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు- వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు- సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷-లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు- తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు- మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు- ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు- వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు- మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు- వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు. దాంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లతో స్పందించారు. ఒక దశలో పోలీసులు తట్టుకోలేక పార్లమెంట్ కాంపౌండ్‌లోకి వెనక్కి వెళ్లిపోయారు. ఈ గొడవలో 19 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వం పార్లమెంట్, ముఖ్య కార్యాలయాలు, రాష్ట్రపతి భవనం చుట్టూ కర్ఫ్యూ విధించింది.

# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి

## ప్రతిపనీ సర్పంచ్ పర్యవేక్షణలో సాగాలి


**హైదరాబాద్,**

త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగా పెత్తనం చేయకుండా సాగాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించు కోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని గతంలోనే సర్పంచులు సైతం అంగీకరించారు.



పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# తెలుగు సాహితీ ద్రష్ట విశ్వనాథ కవి సామ్రాట్ జయంతి



**విజయవాడ,**

తెలుగుభాషకు నిధిలాంటి వారు విశ్వనాథగారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి తెలియని తెలుగువారు ఉండరు. సెప్టెంబరు 10, 1895లో ఆయన కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆయన రచించిన వేయిపడగలు నవల ఎంతో ప్రాచుర్యం పొందింది. దానిని దివంగత ప్రధాని పివి నరసిహారావు హిందీలోకి సహస్ర ఫణ్ పేరుతో అనువందించాక మరింత ప్రాచర్యం దక్కింది. కవి సామ్రాట్’ విశ్వనాథ వారు తన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది. ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థి. విశ్వనాథ ఆధునిక, శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారు. ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య పాటలు),వేయిపడగలు నవల ఉన్నాయి. అనేక అవార్డులలో, ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్ద దిక్కు. అతను చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు - కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు - అతను పాండిత్యము, ప్రతిభలు జగమెరిగినవి. విశ్వనాథ మాట్లాడే వెన్నెముక అని శ్రీశ్రీ అభివర్ణించారు. ’ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు. పట్టింది బంగారం చేయని పట్టూ లేదు. గేయం వ్రాసినా, పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక వైలక్షణ్యం వెల్లివిరుస్తుందని ఆచార్య జివి సుబ్రమణ్యం అనేవారు. తెలుగుతనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి అతను మొదటి రచనలలోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షంనకు జ్ఞానపీఠ అవార్డు లభించినది. ఇది తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల ’ఏకవీర’ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

**ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం.**

అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళు ,, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

## పారిపోయిన ఇద్దరు రిమాండ్ ఖైదీల పట్టివేత

**అనకాపల్లి,**

తప్పించుకు పారిపోదాం అనుకున్న వారి ఇద్దరి వ్యూహం ఫలించలేదు. తిరిగి మరలా కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. చోడవరం సబ్‌జైలు నుంచి శుక్రవారం పరారైన ఇద్దరు ఖైదీలు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. మాదుగుల చోరీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బెజవాడ రాము హెడ్ వార్డర్ వీర రాజుపై సుత్తితో దాడి చేయగా.. నక్కా రవికుమార్ హెడ్‌వార్డర్ వద్ద ఉన్న తాళాలు తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి ప్రధాన ద్వారం లాక్ తీసి పరారయ్యారు. పంచాయతీ మాజీ కార్యదర్శి నక్కా రవికుమార్ ఫించను డబ్బు కాజేసిన కేసులో రిమాండ్ ఖైదీగా సబ్‌జైలులో ఉన్నాడు. వీరిద్దరినీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

## ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

### ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి

### కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్

**న్యూఢిల్లీ**

:ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు– పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు– భారీ వర్షాలు బియాస్, స–÷–లటె–జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు– సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు–, చాలా మంది గల్లంతు అయినట్లు– సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు–, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు– నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

## జగన్ యూరియా రాజకీయం తగదు

### రైతులకు లోటు లేకుండా యూరియా సరఫరా

### మండిపడ్డ టిడిపి అధికార ప్రతినిధి వర్మ

**కాకినాడ**

రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్నప్పటికీ జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19, 385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ–ల ద్వారా అందిందని వివరించారు సత్యనారాయణ వర్మ. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటు–కే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.

## భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

### ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

**అమరావతి**

వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు– కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు– చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్–ప్రైవేట్ భాగస్వా మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు– తెలిపారు. అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు– మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు– పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

## ఎడ్లబండిపై గణనాథుడి ఊరేగింపు

### ఆదిలాబాద్ పట్టణంలో ఊరేగించిన భక్తులు

**ఆదిలాబాద్,**

గణనాథుడి ఊరేగింపు అంటే.. భారీ వాహనం.. డీజే శబ్దాలు.. ఇది ఇప్పటి –టె–ండ్. కానీ ఒకప్పుడు మాత్రం.. ఎడ్ల బండ్లపై గణనాథులను ఊరేగించేవారు. ఊరంతా డప్పు దరువుల మోత మోగేది. సంప్రదాయబద్ధంగా కొలాట ప్రదర్శనలు నిర్వహిస్తూ.. గణనాథులను ఊరేగించి.. అనంతరం చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే అందుకు విరుద్ధంగా కొత్తగా అంటే.. భారీ వాహనాలు, డీజే శబ్దాలకు వ్యతిరేకంగా.. ఎడ్ల బండిపై సంప్రదాయబద్ధంగా గణనాథుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలో గణనాథుడు 11 రోజుల పాటు– పూజలందుకున్నాడు. ఇవాళ సాయంత్రం ఆ లంబోదరుడిని నిమజ్జనం చేశారు. అయితే ఎడ్ల బండితో పాటు– ఎడ్లను సుందరంగా అలంకరించారు. ఇక ఎడ్ల బండిపై గణనాథుడిని ఉంచి ఊరేగింపు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా.. చందా నది వరకు ఎడ్ల బండిపైనే విఘ్నేశ్వరుడిని తరలించారు. అనంతరం చందా నదిలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ గణేశ్ నిమజ్జనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు సురేందర్, నితీష్ కుమార్, రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ లాకర్ నుంచి 60 లక్షల నగదు చోరీ

### లాకర్ పగులగొట్టి దోచుకున్న దుండగులు

**మిర్యాలగూడ,**

ఓ హోటల్లోని లాకర్‌లో భద్రపరిచిన రూ.60 లక్షలకు పైగా నగదును దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శనివారం వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హోటల్ వైష్ణవి గ్రాండ్ నిర్వాహకులు గత కొద్ది రోజులుగా తమ వ్యాపారాల ద్వారా వచ్చిన నగదును హోటల్ మొదటి అంతస్తులోని లాకర్‌లో భద్రపరిచారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఓ దుండగుడు హోటల్‌లోకి ప్రవేశించి.. గది తలుపులు, లాకర్ తాళం పగులగొట్టి నగదు తీసుకెళ్లినట్టు– నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్లూస్ టీ–మ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు– డీఎస్పీ తెలిపారు. ఒకే వ్యక్తి చోరీకి పాల్పడినట్లు– సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించామని తెలిపారు. విచారణ వేగవంతం చేశామని, త్వరలోనే నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

### అపోలోకు తరలించి చికిత్స

**హైదరాబాద్,**

సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు– వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

## చర్లపల్లిలో మాదకద్రవ్యాల ఫ్యాక్టరీ

### నిఘావేసి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్**

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మె ఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు– గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు రూ.12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ పోలీసులు కొన్నా ళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు– రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు– పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.

## దండిగా ఎరువులు ఎంటే ఎందుకు ఇవ్వరు

### క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా?

### ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

**ఏలూరు,**

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ–క్కై–÷–క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు–వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటు–న్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటు–న్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


# స్పోర్ట్స్




# 2025 యూఎస్ ఓపెన్ విజేతగా అల్కరాజ్

### రూ.44 కోట్ల ప్రైజ్? మనీ సొంతం
### రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం
### జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్

యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్?ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్



ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్?కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది. అయితే, ప్రైజ్ మనీలో ఇంత పెరుగుదల ఎందుకు? అల్కరాస్?కు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వచ్చింది?అయితే ప్రైజ్? మనీ పెరుగుదలకు కారణం టోర్నమెంట్ ప్రారంభానికి ముందే ప్రైజ్ మనీని పెంచడం. గత సంవత్సరం వరకు యూఎస్ ఓపెన్‌లో విజేతకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు 31.74 కోట్ల రూపాయలు) లభించేవి. కానీ 2025లో ఈ ప్రైజ్ మనీని 39 శాతం పెంచి 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్ల రూపాయలు) చేశారు. అల్కరాస్?కు ఈ భారీ మొత్తమే లభించింది. రన్నరప్ అయిన యానిక్ సిన్నర్‌కు దానిలో సగం అంటే, సుమారు 22 కోట్ల రూపాయలు లభించాయి. విజయం అనంతరం అల్కరాస్ మాట్లాడుతూ %-% 'నేను



ఇప్పుడు నా కుటుంబం కంటే సిన్నర్‌ను ఎక్కువగా చూస్తున్నాను. అతనితో కోర్ట్, లాకర్‌రూమ్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది' అని నవ్వుతూ అన్నాడు. తన శిష్యుడు అద్భుతంగా ఆడాడని కోచ్ జువాన్ కార్లోస్ ఫెర్రెరో ప్రశంసించగా, అల్కరాజ్ కూడా 'నేను పర్ఫెక్ట్‌గా ఆడాను. సిన్నర్‌ను ఓడించాలంటే ఇలాగే ఆడాలి' అని వ్యాఖ్యానించాడు.సిన్నర్ మాత్రం 'అతను నన్ను మించిపోయాడు. నేను చేయగలిగినంత చేశాను కానీ అతను కీలక సమయాల్లో తన స్థాయిని పెంచుకున్నాడు' అని అన్నాడు.అల్కరాజస్ ప్రతి అద్భుత షాట్‌కి ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఒక అద్భుత వాలీ తర్వాత అల్కరాజ్ కూడా స్వయంగా 'వావ్!' అంటూ చిరునవ్వు చిందించాడు. మరోసారి చేసిన ఓవర్‌హెడ్ స్మాష్ స్టేడియంలో హోరెత్తించింది. సిన్నర్ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ రాకెట్‌ను నేలపైకి విసరడం, నిరాశ చూపించడం కనిపించింది. మొత్తంగా, గత రెండు సీజన్లలో సిన్నర్ ఇతర ఆటగాళ్లపై 109-4 రికార్డు ఉన్నా, అల్కరాజ్‌పై మాత్రం 1-7 వెనుకబడి ఉన్నాడు. వింబుల్డన్‌లో ఓడిన తర్వాత, యూఎస్ ఓపెన్‌లో గెలిచి 'నా కెరీర్‌లోనే అత్యుత్తమ టోర్నమెంట్ ఇది' అని అల్కరాస్ ఆనందం వ్యక్తం చేశాడు.

# దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ భారీ విజయం

### 342 పరుగుల తేడాతో విక్టరీ
### ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్?ల్లో అతిపెద్ద విజయం

సౌతాంప్టన్‌లో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లాండ్ టీమ్? అద్భుత ప్రదర్శన చేసింది. దక్షిణాఫ్రికాపై 342 పరుగుల తేడాతో గెలిచి ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్?ల్లో అతిపెద్ద విజయం సాధించింది. ఈ విజయంతో 2023లో భారత్ శ్రీలంకపై నమోదు చేసిన 317 పరుగుల రికార్డును ఇంగ్లాండ్ చెరిపేసింది. అంతేకాదు ఈ మ్యాచ్? కారణంగా రికార్డుల మోత మోగిపోయాయి. ఆరంభంలో జేమీ స్మిత్ (62), బెన్ డకెట్ (31) వేగంగా రన్స్ చేశారు. ఆ తర్వాత జోరూట్, జెకబ్ బెతెల్ జత కట్టి 182 పరుగుల భాగస్వామ్యం అందించారు. 21 ఏళ్ల బెతెల్ (110) తన తొలి శతకం నమోదు చేసి రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్




బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. రూట్ తన 19వ సెంచరీ (106) సాధించాడు. చివర్లో జోస్ బట్లర్ (62 నాటౌట్, 32 బంతుల్లో) దుమ్మురేపడంతో ఇంగ్లండ్ 414 పరుగులు సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు 414 పరుగులు చేసింది. జేమీ స్మిత్ వేగవంతమైన అర్ధశతకం సాధించగా, బెన్ డకెట్ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత జో రూట్, జెకబ్



బెతెల్ కలిసి 182 పరుగులు తీశారు. రూట్ తన 19వ సెంచరీని నమోదు చేయగా, 21 ఏళ్ల బెతెల్ తన తొలి అంతర్జాతీయ శతకంతో రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. చివర్లో జోస్ బట్లర్ 32 బంతుల్లో 62 పరుగులు చేసి జట్టు స్కోరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాడు. భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా పూర్తిగా కుప్పకూలింది. కెప్టెన్ బవుమా గాయంతో ఆడలేకపోవడం జట్టుకు పెద్ద మైనస్? అయ్యింది. ఆర్చర్, కార్స్ మెరుపు బంతులకు టాప్ ఆర్డర్ బోల్తా కొట్టగా, అదిల్ రషీద్ స్పిన్‌తో టెయిల్‌ఎండర్లను చిత్తు చేశాడు. మొత్తం మీద దక్షిణాఫ్రికా 72 పరుగులకే ఆలౌటై తమ రెండో కనిష్ఠ స్కోరు నమోదు చేసింది. సిరీస్‌ను 2%-%1తో దక్షిణాఫ్రికా గెలిచినా, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చారిత్రక విజయం సాధించింది. ఈ భారీ విజయంపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన రీతిలో కామెంట్స్



పెడుతున్నారు. ఈ ఘనవిజయం తర్వాత అభిమానులు 'జో రూట్ క్లాస్ తిరిగి వెలుగుచూసింది', 'జెకబ్ బెతెల్ భవిష్యత్ స్టార్', 'జోఫ్రా ఆర్చర్ ఆగ్రహం చూడటానికి మజాగా ఉంది' అంటూ కామెంట్లు చేశారు. కొందరు '342 పరుగుల తేడా అంటే ఊహించలేనిది, ఇదే నిజమైన బాజ్‌బాల్' అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన జాక్ బెథిల్

ఇంగ్లాండ్ బ్యాటర్ జాక్ బెథిల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఫోర్లు, సిక్సర్లతో సఫారీ బౌలర్లను ఊచకోత కోశాడు. అసలే మొదటి రెండు వన్డేలు జట్టు ఓడిపోయింది. పరువు నిలబడాలంటే.. మూడో వన్డే కచ్చితంగా గెలవాల్సిందే. ఇక ఆ వన్డేలో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌తో రచ్చలేపింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన




ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 414 పరుగులు చేసింది. ఈ భారీ స్కోర్‌లో



జాకబ్ బెథిల్ కీలక పాత్ర పోషించాడు. మిడిలార్డర్‌లో వచ్చిన ఈ బ్యాటర్.. 82 బంతుల్లో 110 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఇతడికి తోడు సీనియర్ బ్యాటర్ జో రూట్ సెంచరీతో కదంతొక్కాడు. ఇద్దరు కలిసి మూడో వికెట్‌కు 150కి పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మనోడు కేవలం 15 వన్డేలు మాత్రమే ఆడాడు. ఈలోపే తన సత్తా ఏంటో వన్డే క్రికెట్‌కు చూపించాడు. 40 యావరేజ్‌తో 4 హాఫ్ సెంచరీలు, 1 సెంచరీ చేశాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించిన బెథిల్.. కోహ్లీ శిష్యరికంలో బ్యాటింగ్‌లో మెలుకువలు నేర్చుకున్నాడు. ఇదే ఫాం కంటిన్యూ చేస్తే బెథిల్‌ను వన్డే క్రికెట్‌లో ఆపడం కష్టమేనని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని

మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే

చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15

పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.




## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ొా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట.



# మల్లెపూలు గొల్లుమన్నవి


## ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన

**మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ.1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ-చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.**









# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు మాస్ మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది అక్టోబరు 31న రిలీజ్ కు రెడీ అవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్ట్స్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ ÷–టసైల్ కామెడీ,

# కమల్, రజనీల మల్టీస్టార్ మూవీ

## కమల్ హాసన్ ఆసక్తికర వివరాలు

కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభిమానులు సంబరపడుతున్నారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు సృష్టించుకున్నవే.



# అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

### అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై డి నాగరాజు

రామన్నపేట: అక్షర కలం (ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను రామన్నపేట పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున ఉదయం నమ్మదగిన సమాచారంతో పోలీసులు గస్తీ నిర్వహించగా నిధాన్ పల్లి గ్రామ శివారులో ఉన్న జంక్షన్ వద్ద ఎలాంటి అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. ఈ ఇసుకను శోభనాద్రిపురం గ్రామ శివారులో ఉన్న మూసీ వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని తెలియజేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు, రామన్నపేట పరిసర ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు.

# లిడ్ క్యాప్ భూముల పరిరక్షణకు తెలంగాణ సాంఘిక సంక్షేమ, శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ :

హైదరాబాద్: సెప్టెంబరు 9,



( అక్షర కలం): లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ విషయమై మంగళ వారం నాడు సెక్రటరేట్ హైదరాబాద్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు డా ఆరేపల్లి రాజేందర్ అధ్యక్షులు మాదిగ మేధావులు ఫోరం %ద% చైర్మన్ తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ గారితో కలిసి తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన మరియు వికలాంగుల శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిసి లిడ్ క్యాప్ భూముల పరిరక్షించాలని వెంటనే పునరుద్ధరించి చైర్మన్ డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ ఆర్టిజెన్స్ మరియు మాదిగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ లో రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి యదావిధిగా లిడ్ క్యాప్ కార్పొరేషన్ కొనసాగుతుంది. దానికి చైర్మన్, డైరెక్టర్లను నియమించి బడ్జెట్ కేటాయిస్తున్నారు. ఇక్కడ కూడా మా మాదిగల మంత్రి గా మీరు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని, గౌరవ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గార్లకు వివరించి లిడ్ క్యాప్ సంస్థని పునః ప్రారంభించి చైర్మన్ డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి గచ్చిబౌలిలోని లిడ్ క్యాప్ %+ూ% భూములలో యూనిట్ మాల్ మరియు ఇతరులకు పెట్రోల్ బంక్ లీజు %+ూ ఔ% 137 ను రద్దు చేసి క్యాన్సిల్ లెటర్ ఇవ్వాలని డిమాండ్ చేసిన మందకృష్ణ మాదిగ , మరియు డా. ఆరేపల్లి రాజేందర్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగ మేధావుల ఫోరం.చైర్మన్ తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ. లిడ్ క్యాప్ భూముల ఆక్రమణలను పరిరక్షించేందుకు మాదిగ మేధావుల ఫోరం, మరియు తెలంగాణ స్టేట్ లెదర్ వర్కర్స్ ఫేడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, చర్మకారుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిన లిడ్ క్యాప్ భూముల పర్యటన, సమీక్షా సమావేశాల లో భాగంగా గచ్చిబౌలి లోని 43 ఎకరాల లిడ్ క్యాప్ ప్రస్తుత %+ూ% భూముల పర్యటన ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కలెక్టర్ కార్యాలయాలకు, స్మశాన వాటికలు, క్రీడ ప్రాంగణాలు, రైతు వేదిక లకు తీసుకుని భవనాలు నిర్మించారు. అలా కాకుండా చేవెళ్ల డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం మా కేటాయించిన అస్సైండ్ భూముల కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ మొలుగు రాజు, కో కన్వీనర్ జాన్ దర్శనం, మాస్ కార్ శివభయ్య, కిషోర్, బలరాం ఉత్సార్, సల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



వలిగొండ సెప్టెంబర్ 09 అక్షరకలం

:మండల స్థాయి క్రీడా పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. అండర్-17,14 క్రీడా పోటీలు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సుకోజు భాస్కర్ ప్రారంభించారు. ఈ పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ రయి సున్నీస బేగం తెలిపారు. ఖో,ఖో,లో బాలకలకు మొదటి బహుమతి,ఖో,ఖో బాలురు కు మొదటి బహుమతి,వాలిబాల్ బాలికలకు మొదటి బహుమతి,కబడ్డీ బాలురు ద్వితీయ బహుమతి,ఖో,ఖో బాలికలు ద్వితీయ బహుమతి పొందారు.అదే విధంగా ఏ లోకేష్ రన్నింగ్ లో 100 %ఔ% 200 మీటర్స్ లో మొదటి బహుమతి,ఆర్ మైథిలి రన్నింగ్ 100 మీటర్స్ లో ద్వితీయ బహుమతి పొందారు.గెలుపొందిన విద్యార్థులను మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# పాఠశాలలకు రక్షణ కరువు

### మద్యం తాగుతూ నానా విధ్వంసం సృష్టిస్తున్న మందుబాబులు....

వలిగొండ సెప్టెంబర్ 09 అక్షరకలం:

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలు కొందరు ఆకతాయిలకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా తయారవుతున్నాయి.బయట ఎక్కడో కూర్చోని తాగితే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే పోలీసులు కేసులు పెడతారని ఆలోచన చేస్తు పాఠశాలలనే మద్యం తాగడానికి ఆవాసాలుగా చేసుకుంటున్నారు.విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు అని మర్చిపోతూ పాఠశాలలనే బార్లుగా మార్చేస్తూ పనిలో పనిగా పాఠశాల కిటికీలు, దర్వాజాలు,బల్లలను విరగగొట్టడం చేస్తు పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా చేస్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది.సరస్వతీ నిలయంగా భావించాల్సిన పాఠశాలలో మందుబాబులు వీరంగం సృష్టించారు.సోమవారం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు అక్కడి పరిస్థితులను చూసి అవాక్కయ్యారు.పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో తరచూ మందు బాబులు పాఠశాలను అడ్డాగా మార్చుకున్నట్లుగా తెలుస్తోంది.మద్యం తాగిన సీసాలను పాఠశాల ఆవరణతో పాటు.ప్రధానోపాధ్యాయుని గదిని





సైతం కిటికీలోంచి సీసాలను పగులగొట్టారు.ఎక్కడ పడితే అక్కడ సీసాలు పగలగొట్టి ధ్వంసం చేశారు.సెలవులు వచ్చిన ప్రతి సారి ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నామని ఉపాధ్యాయులు చెబుతుండగా,పాఠశాలకు ప్రహరీ నిర్మాణం లేని కారణంగా తరచూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీంతో స్థానిక ఎస్ఐ యుగంధర్ గౌడ్ గ్రామంలోని యూత్ సభ్యులను కౌన్సెలింగ్ ఇచ్చి పాఠశాల ఆవరణలో



అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# క్రీడల్లో వివక్షకు అంతమెప్పుడు?

స్త్రీ, పురుష అసమానతలు కొట్టొచ్చినట్లు కనిపించేచోటల్లో క్రీడా రంగం ఒకటి. కొత్త సహస్రాబ్దిలో సైతం క్రీడల్లో మహిళల పట్ల వివక్ష అడ్డూ అదుపూ లేకుండా సాగిపోతుండడం మన జాతికే సిగ్గుచేటు. ప్రపంచ జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళలకు సమానావకాశాలు ఇప్పటికీ మిథ్యగానే మిగిలిపోయాయి. పురుషుడై పుట్టడమే గొప్ప అనుకునే పితృస్వామ్య భావజాలం సమాజంలో పాతుకుపోవడం దీనికి ఒక ముఖ్యకారణం. మహిళలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత గురించి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలను ఇక్కడ మననం చేసుకోవాల్సిన అవసరముంది. 'ఒక జాతిని మేల్కొలపాలంటే మహిళలను ముందు మేల్కొలపాలి. వారు చైతన్యవంతులైతే మొత్తం కుటుంబమే చైతన్యవంతమవుతుంది. తద్వారా యావద్దేశం పురోగమిస్తుంది' అన్నారు. ఈ సందర్భంగానే రష్యా విప్లవ సారథి, ఇరవయ్యో శతాబ్దపు చరిత్ర గతినే మార్చేసిన మహనీయుడు వి ఐ లెనిన్ %--% మహిళల ప్రాముఖ్యత గురించి నొక్కిచెబుతూ 'ప్రతి ఒంటగత్తె ఒక రాజకీయవేత్త కావాలి' అని అంటారు. ఆణిముత్యాల్లాంటి ఆ మహనీయుల మాటలు నెరవేరాలంటే ప్రతి బాలికకు ప్రాథమిక విద్యతోబాటే క్రీడల్లోనూ ప్రోత్సహించాలి. ఒకప్పటి సోషలిస్టు రష్యా, నేటి చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాల్లో మహిళలు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకు దీటుగా క్రీడల్లో రాణిస్తున్నారంటే దానికి కారణం అక్కడి ప్రభుత్వాలు, సమాజం ఇస్తున్న ప్రోత్సాహమేనని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఇక మన దేశం విషయానికి వస్తే నూట నలభై కోట్ల మందికిపైగా జనాభాతో జనాభాపరంగా ప్రపంచంలోనే అతి పెద్ద దేశంగా ఉన్న భారత్ ప్రపంచ క్రీడా పటంలో ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

స్వాతంత్ర్యానికి ముందు ఒలింపిక్స్‌లో భారతీయ మహిళలు పాల్గొన్న దాఖలాలే లేవు. స్వాతంత్ర్యం వచ్చిన ఐదేళ్లకు అంటే 1952లో మొట్టమొదటిసారి ఒక భారతీయ మహిళ ఒలింపిక్స్‌లో అడుగుపెట్టారు. రెండవసారి 1975లో. ఇప్పటికీ ఒక సాక్షి మాలిక్, ఒక పీటీ ఉష, ఒక కరణం మల్లీశ్వరి, ఒక సానియా మీర్జా, ఒక పివి సింధు, ఒక మేరీకోమ్, ఒక అంజూ బాబీ జార్జ్, ఒక జ్యోతిర్మయి సిక్దార్‌ను చూసి మనం మురిసిపోతుంటాం. ఇంత పెద్ద దేశం క్రీడల్లో ఇంతగా ఎందుకు వెనకబడుతోంది? క్రీడల్లో మహిళల పట్ల తరతరాలుగా సాగుతూ వస్తున్న వివక్ష ఒక కారణమైతే, పేదరికం, ప్రభుత్వాల నిర్లక్ష్యం మరో కారణం. దిగువ మధ్యతరగతి, అట్టడుగు వర్గాల పిల్లల్లో క్రీడల పట్ల మక్కువ ఉన్నా ఆర్థిక స్తోమత లేక ఆ కోరికను చంపుకోవాల్సి వస్తుంది. దీనికి తోడు సామాజికంగా అవమానాలు, అవహేళనల గురించి వేరే చెప్పనక్కర్లేదు. పట్టణాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లో ఈ వివక్ష ఎక్కువగా కనిపిస్తుంది. క్రీడల్లో పాల్గొంటే పునరుత్పత్తి సంబంధమైన ఆరోగ్యసమస్యలు వస్తాయని, అందం దెబ్బతింటుందని ఇలా రకరకాల అపోహలు ఉన్నాయి. వీటన్నిటినీ అధిగమించి గ్రౌండ్‌కు వెళితే %--% అక్కడ సరైన మౌలిక సదుపాయాలు ఉండవు. బట్టలు మార్చుకునేందుకు, కాలకృత్యాలు తీర్చుకునేందుకు సరైన సదుపాయాలు ఉండవు. మహిళల క్రీడలకు మీడియా కవరేజీ కూడా తక్కువే. క్రీడా పోటీలను వీక్షించేవారు కూడా తగినంతగా ఉండకపోవడం వంటివి ఈ అసమానతలకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. అంతకన్నా దారుణమైన విషయం మహిళా అథ్లెట్ల పట్ల లైంగిక వేధింపులు. ఈ సంస్కృతి క్రీడా సమాఖ్యల్లో కింది నుంచి పై దాకా పాకింది. స్కూళ్లలోను, స్టేడియాల్లోను మహిళా కోచ్‌లు తగినంత మంది లేకపోవడం.. క్రీడా సమాఖ్యల్లో, ఒలింపిక్ కమిటీల్లో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వంటి వాటిలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఉంటే లైంగిక వేధింపులను చాలావరకు నిరోధించవచ్చని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె ఎస్ వర్మ కమిటీ అభిప్రాయపడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 18 వరకు సమానత్వ హక్కుకు గ్యారెంటీ ఇస్తున్నాయి. 'క్రీడా మైదానాలు వంటి బహిరంగ ప్రదేశాలను స్త్రీ, పురుష అన్న తేడా లేకుండా అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్టికల్ 15 చెబుతోంది.' ఒకవేళ ఎవరైనా వివక్ష చూపిస్తుంటే సదరు బాధితులు హైకోర్టు లేదా సుప్రీం కోర్టును ఆశ్రయించే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 32, 226 కల్పిస్తున్నాయి.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజి నూట పదకొండవ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జాన్ మిల్టన్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలుగు విభాగం మరియు సాహితీ సాంస్కృతిక విభాగ అధిపతి డాక్టర్ కపిలభారతి అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జాన్ మిల్టన్ మాట్లాడుతూ కాళోజీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అక్షరాన్ని ఆయుధంగా ప్రయోగించిన అసలు సిసలు తెలంగాణ కవి అని కాలోజీ తండ్రి మహారాష్ట్రకు చెందగా తల్లి కన్నడ ప్రాంతం చెందినవారు కానీ తాను




మాత్రం అచ్చ తెలంగాణ వ్యక్తిగా తెలంగాణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడమే కాక ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ కాళోజి ప్రత్యక్షమై జనంలో తానుగా తానే జనంగా జీవించి ప్రజాకవిగా పేరుపొందారని అన్నారు. తెలుగు విభాగానికి చెందిన నందూరి రాంబాబు మాట్లాడుతూ బడి పలుకులు కాదు పలుకుబడులు కావాలి అని ఉద్బోధించిన వ్యక్తి కాళోజీ అని తెలియజేశారు. తెలుగు అధ్యాపకులైన సుబ్బరాజు మాట్లాడుతూ కాళోజి స్వేచ్ఛతో కూడిన బాధ్యతాయుతమైన జీవితానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత సామాజిక బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది అలాగే గణపతుల తయారీలో గెలుపొందిన వారికి కూడా బహుమతులు అందివ్వడం జరిగింది.

# కొనసాగుతున్న భద్రాచలం ఆర్టీసీ కార్మికుల ఆందోళన బాట


**అక్షర కలం /భద్రాచలంప్రతినిధి**


భద్రాచలం అంతర్రాష్ట్ర కూడాలి భద్రాచలం ఆర్టీసీ డిపోలో టీం డ్రైవర్లు తమ శ్రమను దోసుకుంటున్నారంటూ ఆందోళన బాట పట్టారు డిపో మేనేజర్ ఒంటెద్దు పోకడలతో మా ప్రాణాలు గాల్లో కలిసి పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంప్లాయిస్ యూనియన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఐ యన్ .టి.యు.సి, టి. ఎం.యు,యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నుండి ఆందోళనబాట పట్టిన సుమారు అరవై మంది కార్మికుల పోరాటం మంగళవారం కూడా కొనసాగుతుంది సమస్యలు పరిష్కరించే వరకు విధులను బహిష్కరిస్తామంటూ టీం డ్రైవర్లు చెబుతున్నారు దీంతో యజమాన్యం చేసేది లేక పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ విఫలమయ్యాయి ఈ క్రమంలో కార్మికులు డిపో ఆవరణంలోనే ఆల్పా అల్పాహారాన్ని భుజించారు మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం నిద్ర ఇక్కడే అంటూ డ్రైవర్లు అంటున్నారు భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి విధుల్లో చేరినాటి నుండి నూతన పోగడలకు శ్రీకారం చుడుతూ కార్మికుల శ్రమను అడ్డంగా దోచుకుంటున్నారని టీం డ్రైవర్లు ఆరోపిస్తున్నారు రీజియన్ లోని ఏడు డిపోల పరిధిలో ఎక్కడా లేని విధంగా భద్రాచలం డిపోలో పనిచేసే టీం డ్రైవర్ల పై అధిక పని భారం మోపుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని కార్మికులు మండిపడుతున్నారు ఒక్కొక్క టీం డ్రైవర్ వారానికి పద్దెనిమిది వందల తోభై కిలోమీటర్లు పనిచేయాల్సి వస్తుందని భద్రాచలం నుండి హైదరాబాద్ సర్వీస్ నడిపే క్రమంలో టీం డ్రైవర్లు నరకయాతన



పడుతున్నారు అని అన్నారు వాటర్ బాటిల్స్ సప్లై చేసే దగ్గర నుండి రిజర్వేషన్ .చెక్ చేసుకోవడం కార్గో పార్సిల్స్ సప్లై పాసింజర్లకు టికెట్లు సరఫరా చేయటం వంటి పనులు ఉంటున్నాయని ఈ క్రమంలో ఏడు గంటల్లోనే హైదరాబాద్ చేరుకోవాలంటూ నిబంధనలు పెడుతున్నారని మిగులు ఆయిలు ఉండాలంటూ వేధిస్తున్నారని తద్వారా డ్రైవర్లు పని ఒత్తిడికి గురవుతున్నారని అంటున్నారు గత కొన్ని రోజుల క్రితం సుమారు ఎనిమిది మంది డ్రైవర్లు విధి నిర్వహణలోనే సిక్ అయ్యారని ఇద్దరూ ముగ్గురు డ్రైవర్లు మార్గమధ్యలోనే ఆసుపత్రి పాలయ్యారని ఆరోపిస్తున్నారు ప్రజలను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన తాము అధిక ఒత్తిడితో విధులు నిర్వహిస్తూ ఒక్కొక్కసారి ప్రయాణికులను గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చలేము అనే ఆందోళన తీవ్రవతమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాము విధులు బహిష్కరించడంతో డిపో మేనేజర్ అర్హత లేని ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో హైదరాబాద్ సర్వీసులు నడిపిస్తున్నారని నిబంధనల ప్రకారం అవుట్సోర్సింగ్ డ్రైవర్లు పల్లె వెలుగుఎక్స్ ప్రెస్ సర్వీసులు తప్ప డీలక్స్ సూపర్ డీలక్స్ ఆపై సర్వీసులు తోలరాదని ఈ క్రమంలో వారిని హైదరాబాద్ సర్వీస్ లకు పంపిస్తే ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ ఉండదని డిపో మేనేజర్ ఆర్థిక లాభాలకు కక్కుర్తి పడుతూ తనకు మంచి పేరు రావాలనే దురుద్దేశంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కార్మికులు మండిపడుతున్నారు అంతేకాకుండా సర్వీసులు నడపాలని ఉద్దేశంతో అప్పుడే ఇన్కమింగ్ అయిన డ్రైవర్లను కూడా లాంగ్ సర్వీసులకు పంపుతున్నారని ఇలాంటివారు సురక్షితమైన డ్రైవింగ్ చేసే అవకాశం చాలా తక్కువ అని కార్మికులు చెబుతున్నారు పని భారంతో డ్రైవర్లు మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యాల పాలవుతున్నారని ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికైనా టీం డ్రైవర్లపై దయ చూపాలని ఆందోళనబాట పట్టిన కార్మికుల అంటున్నారు లాంగ్ సర్వీసులకు కండక్టర్ ని ఇవ్వాలని కిలోమీటర్లు తగ్గించాలని మిగతా డిపోల మాదిరిగానే భద్రాచలం డిపోలో విధులను మాస్టర్లు సరిచేయాలని కార్మికుల ఆరోగ్యం పట్ల యాజమాన్యం శ్రద్ధ తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కరించే అంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని చెబుతున్నారు.

# ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న జీవనధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ సీజ్





**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

భద్రాచలం పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు తెలిపారు. మంగళవారం నాడు భద్రాచలం నుండి కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్ ఎదురు సందులో జీవధార ఎలక్ట్రో హెర్బల్ ఇటలీ వైద్య విధానంతో వైద్యం చేస్తున్న ప్రైవేట్ క్లినిక్ ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని భద్రాచలం పట్టణ ప్రజలు కొందరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురాగా ఆయన అదనపు వైద్యాధికారి సైదులు, డిప్యూటీ డి



ఎం హెచ్ ఓ చైతన్యను ఆస్పత్రిని సందర్శించి తగిన వివరాలు సేకరించాలని మౌఖికంగా ఆదేశించగా, మంగళవారం నాడు కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్ ఎదురు సందులో నడపబడుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ ప్రైవేట్ క్లినిక్ ను డాక్టర్ గురు రామకృష్ణ అనే వ్యక్తి ఐదు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండ నడుపుతున్నాడని తెలిసిందని, వెంటనే ఆసుపత్రిలోని పూర్తి రికార్డులను తనకి చేయగా విషయం బహిర్గతమైనదని అన్నారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా నడుపుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆయుష్ వైద్యాధికారి మరియు పాయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

## సంగం వెంకట పుల్లయ్యమోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భద్రాచలం



**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోజు రోజుకి పర్యావరణం దెబ్బ తింటుందని, అడవులు తగ్గి పోయి, వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని, దీనికి కారణం మనిషి స్వార్థమే అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని హారంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికే సొంతం అని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని తన యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీ జి.యస్. శంకర రావు, బోగాల శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు,మువ్వా దమయంతి, కుంచాల రాజారామ్, అడబాల వెంకటేశ్వరరావు, రాసమళ్ళ రాము, ఏ. రామిరెడ్డి, ప్రియాంక, సురేష్, భాస్కర్, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

విద్యార్థులు కష్టపడి చదివి ఇష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ అన్నారు. చిట్యాల మండల పరిధిలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల, చిన్న కాపర్తి, లలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక మెడిటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గూడూరి అంజిరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా గూడూరి అంజిరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ యువ వికాసం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, పెంచి పట్టుదలను, క్రమశిక్షణను నేర్చుకొని విద్యార్థి జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి విధంగా చేస్తుందని అన్నారు, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు విద్యార్థుల అభివృద్ధి కోసం తోడ్పడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేగుల గడ్డ నర్సింహా గౌడ్ జాయింట్ సెక్రటరీ లయన్ పంతంగి కరుణాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు లయన్ పొన్నం లక్ష్మయ్య గౌడ్, సభ్యులు గంగపురం భాస్కర్ గౌడ్ ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్ గారు, ఇందిర, కవిత, ప్రసన్న, మంజుల, సాదిక్, తిరుమల, గంట శ్రీనివాస్, బాలకృష్ణ , ఆశ్రఫ్ అలీ , చంద్రశేఖర్ గారు మరియు ఇతర గురువులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు




# అక్షరాన్ని ఆయుధంగా మార్చిన ప్రజాకవి కాళోజి నారాయణరావు

## చిట్యాల గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

**చిట్యాల అక్షర కలం (ప్రతినిధి)**

కలాన్ని కాగడగా మార్చి అక్షరాన్ని ఆయుధంగా మార్చి తెలంగాణ యాస భాష కాపాడిన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని చిట్యాల పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులతో



పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో వాడుతున్న భాష పై జరుగుతున్న అణచివేతకు దిక్కార స్వరమై తెలంగాణ భాష యాసను ఉనికిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలంగాణ విమోచన ఉద్యమాలలో నిజాం ప్రభుత్వాన్ని తన అక్షరాన్ని ఆయుధంగా మార్చి నిజాం నిరంకుశ పాలన ధిక్కరించిన ప్రజా కవి , కాళోజీ నారాయణ రావు అని , జనం గోస ను తన గొడవగా మార్చి తెలంగాణ ప్రజలలో చైతన్యం నింపిన కవి అని తెలంగాణ ప్రజల పక్షం నిలిచి ప్రజా గొంతుకై ప్రజలకై బతుకు దార పోసిన మహాకవి అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాము, లింగయ్య, రమేష్ రెడ్డి, మధు, శేఖర్ , ఫరీద్, సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర నూతన బిజెపి కమిటీలో ఎన్నికైన బిజెపి నాయకులను మంగళవారం రోజున చిట్యాల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్ లకు శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో తెలంగాణ ప్రాంతంలో విస్తరించి అధికారంలోకి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పబ్బు వెంకన్న గౌడ్ కట్టంగూరు మండల అధ్యక్షులు నీలం నాగరాజు నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షులు పల్స శ్రీను బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణ జయంతి

వలిగొండ సెప్టెంబర్ 09 అక్షరకలం:తెలంగాణ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కవి,కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం..



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 9 (అక్షర కలం ):**

నాగార్జునసాగర్ లోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులతో కలిసి మొదట కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ ఆశలు, ఆశయాలకు తగినట్లుగా తెలంగాణ భాషను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత తెలుగు భాష ఉపాధ్యాయులపై ఉందని, తెలుగు భాష పరిరక్షణ సారథులు భాషోపాధ్యాయు లేనని అన్నారు. ఆ తరువాత తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల అసెంబ్లీ కార్యక్రమాలను మొదటినుండి చివరివరకు పూర్తిగా తెలుగులోనే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సతీష్ , పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంత దేశానిది అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన కవిత్వంతో కాళోజి నారాయణరావు ప్రజలను మమేకం చేసారని జిల్లా పరిషత్ సీ ఈవో వి. వి అప్పారావు



**సూర్యాపేట,సెప్టెంబర్ 9 (అక్షర కలం ):**

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజి నారాయణ రావు 111 వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, కాళోజి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని సాంస్కృతిక పరంగా, భాషాపరంగా కాళోజీ పాత్ర ఎంతో ఉన్నదని, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, యూనివర్సిటీ విద్యార్థులకు అనుకూలంగా అనేక పోరాటాలు చేశారని, స్వాతంత్ర ఉద్యమంలో సైతం కీలక పాత్ర పోషించారని, బూర్గుల రామకృష్ణారావు, జమలాపురం కేశవరావు, పీవీ నరసింహారావు వంటి నాయకులతో అనేక ఉద్యమాలు చేశారని, వారి ఆశయాలను నేరెవేర్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి టి. నరసింహులు, డిపిఓ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్ నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం



**నల్లగొండ సెప్టెంబర్ 9 (అక్షర కలం ):**

ఈరోజు నాగార్జున ప్రభుత్వ కళాశాల( స్వయం ప్రతిపత్తి )లో ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గారి అధ్యక్షతన తెలుగు శాఖ విభాగం, మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కాళోజి నారాయణరావు చిత్రపటంనకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తన సిరా చుక్కతో అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని ప్రజల కోసం పోరాడి ప్రజాకవి అయ్యారని అన్నారు మరియు కాళోజీ జయంతిని తెలంగాణ మాతృభాష దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో డా. బట్టు కిరీటం,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగు కోటయ్య ,ఎం వెంకటరెడ్డి కంబాలపల్లి శివరాణి,డా. బొజ్జ అనిల్ కుమార్, డాక్టర్ మల్లేశం, ఎం సావిత్రి ,గోవర్ధనగిరి, ప్రభాకర్, లింగస్వామి, భూపాల్, టంగుటూరి అంజయ్య, డి.అంజయ్య, జాజుల దినేష్, ఈ అంకుస్ నాజియా, నస్రిన్,హస్రత్ బేగం, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

### ముదిరాజ్ ముద్దుబిడ్డ డా!!శ్రీ తుటుపల్లి రవి కుమార్ ముదిరాజ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన సందర్బంగా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన బిజెపి ఒ బి సి మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్.....



# రేపు నల్లగొండ లో సిపిఐ నేత సురవరం సంతాప సభ కామ్రేడ్ సురవరం యాదిలో....

**అక్షర కలం /ప్రతినిధి :**

సిపిఐ జాతీయ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గారి సంతాప సభ సెప్టెంబర్ 10న నల్లగొండలో నిర్వహిస్తున్న నేపథ్యంలోసురవరం గారు నల్లగొండ జిల్లా అభివృద్ధికి వారు చేసిన సేవలను గుర్తించుకుందాం!!సుధాకర్ రెడ్డి గొప్ప స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో జన్మించినారు. మనదేశ వామపక్ష ఉద్యమంలో కీలక బాధ్యతలను నిర్వహించారు. జాతీయ స్థాయి యువజన -విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించారు.1972-80 మధ్యకాలంలో దాదాపు 40 దేశాలకు పైగా పర్యటించారు.1995-97 లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 1997-2005 వరకు కార్యదర్శిగా, 2008 నుండి కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా, 2012-2019 వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. అనేక ఉద్యమాలలో పాల్గొని అరెస్టు కావటమే కాకుండా జైలు జీవితాన్ని కూడా అనుభవించారు.

అనేక అంశాలపై సామ్రాజ్యవాదం - యుద్ధోన్మాదము - పెట్టుబడిదారి విధానము- పెరుగుతున్న నిరుద్యోగత - అసమానతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలపై అనేక వ్యాసాలతో పాటు.. అనేక అంశాలపై ప్రసంగించారు. చివరిగా 2005లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రసంగించారు. మొదటిసారిగా 18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కు కావాలని ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులుగా విజయవాడ నుండి హైదరాబాదుకు నిర్వహించిన యువజన జాతాల సందర్భంగా కోదాడ-సూర్యాపేట బహిరంగ సభలో 1974 లో పాల్గొన్నారు. 1998 లో నల్లగొండ నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత శ్రీరాంసాగర్ రెండవ దశ(కాకతీయ కాల్వ)ను 284 కి. మీ నుండి 346 కి. మీ వరకు పొడిగించి వరంగల్, ఖమ్మం, నల్లగొండ 3 జిల్లాలకు ఆయకట్టు 4,40,000 ఎకరాలకు అందించే విధంగా చేపట్టిన పథకాన్ని మూడుసార్లు ప్రధాని, మంత్రులు శంకుస్థాపన చేశారు.4-5-1984 లో ఇందిరాగాంధీ ఎన్టీఆర్ శంకుస్థాపన చేయగా, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా పనులు చేయకపోవడం 1996లో ఎన్నికల ముందు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి గారు తిరుమలగిరి దగ్గర ప్రగతి నగర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. పనులు జరగక పోవడంతో1998 లో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సురవరం తక్షణమే 346 కి. మీ వరకు కాల్వల చేపట్టి తుంగతుర్తి, తిరుమలగిరి, సూర్యాపేట ప్రాంతంలో 12 మండలాలలోని గ్రామాలకు 2,57,507 ఎకరాలకు నీరు ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించి తిరుమలగిరి లో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం గారితో భారీ బహిరంగ సభ చేపట్టడం జరిగింది. కాల్వ పనులు చేపట్టడానికి కృషి చేసినారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సాగు, త్రాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేక దృష్టితో చూడాలని సిపిఐ మరియు 8 వామపక్ష పార్టీలతో జిల్లాలో చేపట్టిన వందరోజుల కార్యక్రమాల్లోను.. జిల్లా బంధు తర్వాత వేలాది మందితో చలో సెక్రటేరియట్ కు 1997 మార్చి 14 న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సురవరం కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. సురవరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలో ఉండి 2000 సంవత్సరం డిసెంబర్ 15న వరంగల్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కృష్ణా, గోదావరి నది జలాలపై చేపట్టబడి పెండింగ్ ప్రాజెక్టులు, ఎత్తిపోతలు పథకాలను, మూతపడిన పరిశ్రమలు తెరవాలని, నల్లగొండ



జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కరించాలని తదితర డిమాండ్లతో విస్తృతంగా ప్రచారం చేయించి వేలాది మందితో వరంగల్ లో బహిరంగ సభ నిర్వహించి ఆనాటి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. 2000 సంవత్సరం ఆగస్టులో ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ బోర్డ్ ను ప్రవేటికరించి, విద్యుత్ రేట్లు పెంచాలని నిర్ణయించటాన్ని వ్యతిరేకిస్తూ నల్లగొండ, దేవరకొండలో ప్రాంతాల్లో జరిగిన సభలో పాల్గొన్నారు. ఆగస్టు 28న జరిగే చలో అసెంబ్లీకి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. అక్రమ కేసులు పెట్టబడినవి.

**డిండి ప్రాజెక్టు నుండి నల్లగొండ వరకు పాదయాత్ర :**

జిల్లా సాగు, త్రాగునీటి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఎస్ ఎల్ బి సి పూర్తి చేయాలని, డేంది ఎత్తిపోతలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో 2003 సెప్టెంబర్ 9 నుండి 15 వరకు చేపట్టిన పాదయాత్రకు నాయకత్వం వహించి 6 రోజులు 120 కి. మీ. ఆరుపదుల వయసులో నడిచారు. 1998 లో 2004-09 లో నల్లగొండ జిల్లా నుండి పార్లమెంటుకు ఎన్నికైన సుధాకర్ రెడ్డి ఆనాటి యూపీఏ ప్రభుత్వంలో లేబర్ అండ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా ఉన్నారు.' కార్మిక చట్టాల సవరణ మరియు ఇతర ప్రొవిజన్స్ బిల్లు2005 ను.. ప్రవేశపెట్టి అందులో కార్మికులకు గ్రాటివిటీ, బోనసు, సాంఘిక భద్రత తదితర చర్యలు చేపట్టాలని సూచించింది. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని చేపట్టడానికి కృషి చేసిందు.దీనిద్వారా 13.5 కోట్ల మంది కార్మికులు వంద రోజులు ఉపాధి పని కల్పించడం జరిగింది.

నల్లగొండ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులపై, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించే పథకాలను పూర్తి చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి గార్లకు అనేక రిప్రజెంటేషన్స్ ఇవ్వటం జరిగింది.

**నక్కల గండి నుండి హైదరాబాద్కు పాదయాత్ర :**

శ్రీశైలం సొరంగపనితోపాటు నక్కల గండి రిజర్వాయర్ నుండి డేంది ఎత్తిపోతలు చేపట్టాలని 2012 మార్చి నెలలో14 నుండి 21 వరకు 200 కి. మీ పొడవునా 500 మంది కార్యకర్తలతో పాదయాత్ర సాగింది. పాదయాత్రకు ప్రారంభంలోను, ముగింపులోనూ సురవరం పాల్గొని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ పై వ్యతిరేక పోరాటం : నల్లగొండ జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలో చారిత్రాత్మక ప్రసిద్ధిగాంచిన రాచకొండ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఫీల్డ్ ఫైరింగ్ రెంజి ను ఏర్పాటు చేయటానికి పూనుకున్నది. ఒకప్పుడు రాచకొండ ప్రాంతం 35 వేల కిలోమీటర్ల ప్రాంతంలో వ్యాపించి ఉన్న ప్రాంతం. 3వేల కిలోమీటర్ల ప్రాంతంలో ఫీల్ ఫైరింగ్ రేంజ్ చేపట్టడానికి నిర్ణయించిన నేపథ్యంలో.. దీనిపై పార్లమెంటు సభ్యుడుగా సురవరం సుధాకర్ రెడ్డి పార్లమెంట్లో ఈ సమస్యను లేవనెత్తి.. అదేవిధంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వివరించి నిలుపుదల చేయించాడు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో కలిసి వచ్చే జాతీయ పార్టీలందరితో మాట్లాడి తెలంగాణకు అనుకూలంగా మద్దతు ఇచ్చే విధంగా కృషి చేశారు.

**ఉజ్జిని రత్నాకర్ రావు-**
**9490952646**
**సిపిఐ సీనియర్ నాయకులు.**

## ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పై జలసౌధలో సమావేశం

### హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి...

### మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి కామెంట్స్:

**అక్షర కలం / ప్రతినిధి:**





రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి మన జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కావడం మనకు సానుకూలంశం.పెండింగ్ ప్రాజెక్ట్ లు అన్ని స్పీడప్ అవుతున్నాయి.నేను 2005 లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఒప్పించి %టూదీజ% సొరంగానికి శ్రీకారం చుట్టాం...ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్పూర్తి అయితే కృష్ణాలో అలకేటెడ్ నీటినిగ్రావిటీ ద్వారా తెచ్చుకోవచ్చు.. కేవలం రాజకీయ దురుద్దేశంతో పదేళ్లు పక్కన పెట్టారు..2027 నాటికి %టూదీజ% పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి,ఇరిగేషన్ మంత్రి చెప్పడం సంతోషం..సాగర్ బ్యాక్ వాటర్ చాలా విలువైనవి.. వాటిని చివరి వరకు అందేలా లైనింగ్ కోసం టెండరింగ్ చేసినందుకు ఇరిగేషన్ మంత్రికి రైతుల పక్షాన ధన్యవాదాలునార్కట్ పల్లి మండలం జిల్లాలో ఫ్లోరైడ్ ప్రభావం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో ఒకటి.అందుకే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ చేపట్టాం.. రిటైర్డ్ ఇంజనీర్లతో పలుమార్లు స్వయంగా చర్చించి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టుకున్నాంరిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రారంభించుకున్నాం..ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ లెవెల్ మెయింటైన్ చేస్తూ..బ్రాహ్మణ వెల్లెంల కు రెగ్యులర్ గా వాటర్ పంపింగ్ చేయాలి..రాష్ట్ర మంతా వర్షాలు పడ్డా..నల్గొండ జిల్లాలో కట్టంగూరు,మునుగోడు,నార్కట్ పల్లి లో వర్షాలు అతి తక్కువ పడ్డాయి..ఇప్పుడు డ్రింకింగ్ వాటర్ కు ప్రాబ్లం ఉంది. పంటకు సాగునీటి కోసం చూస్తున్నారు రైతులు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నది...పంపులు రెడీగా ఉన్నాయి..అధికారులకు ప్రతిసారి చెప్పాలా..? వాటర్ పంపింగ్ చేసి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలి.అంతేగాక..అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపాలనే ప్రయత్నం చేస్తున్నాం..

**ఇప్పటికే కొత్త ఆయకట్టు సృష్టించాం..**

అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు వేసిన..ఈ ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు రివైజ్డ్ టెండర్లు వేయలేదు..రైతులకు సాగునీరు అందించాలని పైపు లైన్ కోసం నా సొంతంగా 30లక్షలు ఖర్చు చేశాను..300 కోట్లు బ్రహ్మణ వెల్లెంల కోసం కేటాయించాలని కోరుతున్న10 శాతం నిధులు..సుమారు 3వేల కోట్లు ఖర్చు చేస్తే ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్ని పూర్తి అవుతాయి..

## త్రివేణి లో కాళోజి జయంతి వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పుట్టుక నీది -చావు నీది బ్రతుకంతా దేశానిది...అంటూ తెలంగాణ మాండలికంలో చక్కని కవితలు అల్లిన విశ్వ మానవ కవి కాళోజీ నారాయణరావు. ఆయన జయంతిని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకుంటాం ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక తెలుగు సొగసును మాతృభాషలోని తీయదనాన్ని ప్రతి ఒక్కరు ఆనందించాలని ప్రపంచంలో ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషకున్న ప్రత్యేకత తరగదని అన్నారు. అనంతరం పాఠశాల స్థాయిలో జరిగిన వ్యాస రూప, వక్తృత్వ మరియు కవితల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరభాష జ్ఞానాన్ని సంపాదించి ఏ ప్రాంతంలోనైనా బ్రతకగలిగేలా మనం ఎదిగినప్పటికీ మాతృభాష యొక్క మూలాలను మరవరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సైబర్ భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : గుట్టల బజార్ మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , (సైబర్ సెక్యూరిటీ ) పోలీస్ అధికారి శ్రీ.ఎం.విజయకుమార్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో పాటు సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని అన్నారు . నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆన్లైన్ భద్రతపై అవగాహన కల్పించడం , సోషల్ మీడియా , ఆన్లైన్ గేమింగ్ వంటి ప్లాట్ఫారమ్లలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , పాస్వర్డ్ భద్రత మరియు తెలియని వ్యక్తులు పంపే నకిలీ ఈ - మెయిల్స్ , మెసేజ్లు లేదా లింక్లను నమ్మవద్దని , వ్యక్తిగత సమాచారం , ఫోన్ నంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వద్దని అలాగే సైబర్ బెదిరింపులు మరియు తధితర అంశాల పై అవగాహనా కల్పించారు . పాఠశాల బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ సెషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని , భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



# ముగిసిన వందరోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం

నల్లగొండ, సెప్టెంబర్,09( అక్షర కలం ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది.. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని పలు ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలలో శానిటేషన్ డ్రైవ్ ను





నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ సహాయ కమిషనర్ రవీందర్ రెడ్డి రాంనగర్ మున్సిపల్ పార్కులో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక సందర్భంగా నల్గొండ పట్టణంలో శానిటేషన్పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చిన్న కాలువలో పెద్ద కాలువలలో మిషన్లో కార్మికులతో కలిసి పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో చెట్లను నాటి వాటి సంరక్షణ కార్యక్రమాలు చేయడంతో పాటు ఇంటింటికి చెట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనధికార భవనాలను గుర్తించి వాటికి అసైన్మెంట్లు చేసి భువన యాప్ లో వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. అక్రమంగా ఉన్న ట్రేడ్ లైసెన్స్, నల్లాలను గుర్తించి వాటిని రెగ్యులర్ చేయడం జరిగిందని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ఈ ప్రణాళికనే కాకుండా నిరంతరంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్ నంద్యాల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణ రావు గారి జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



నల్లగొండ సెప్టెంబర్ 9 (అక్షర కలం ):

ప్రజాకవి కాళోజి నారాయణరావు గారి జయంతి సందర్భంగా,జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ గారు చిత్ర పటానికి పూలమాల వేసి మాట్లాడుతూ ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాళోజి సేవలు మరువలేనివవి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, డి.పి.ఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మరింత బలోపితం కావడానికి కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ కమలాపురం గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శి భాను**

మంగపేట, సెప్టెంబర్ 09 ( అక్షర కలం ) :



కమలాపురం గ్రామంతో పాటు మంగపేట మండలంలో పార్టీ మరింత బలోపితం కావడానికి తన వంతు కృషి చేస్తానని కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భాను అన్నారు. మంగళవారం మండలంలోని కమలాపురంలో స్థానిక విలేకరులతో వడ్లకొండ భాను మాట్లాడుతూ తనను కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన ప్రియతమ నాయకురాలు, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ ( సీతక్క )కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దాలి నాగమణి, కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు శానం నిర్మల, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి లతో పాటు నన్ను నిరంతరం ప్రోత్సహిస్తున్న పార్టీ నాయకత్వానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులకు, మండల సీనియర్ నాయకులకు, గ్రామ సీనియర్ నాయకులకు, కమలాపురం గ్రామ కమిటీకి, మహిళా నాయకురాళ్లకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రతీ ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వడ్లకొండ భాను అన్నారు. తనపై నమ్మకంతో కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి పార్టీ నేతల సహకారంతో, ప్రతి కార్యకర్తతో ఐక్యంగా ముందుకు సాగుతూ అంకితభావంతో నిబద్ధతతో పని చేస్తానని వడ్లకొండ భాను తెలిపారు.

## ఏసీబీ వలలో నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక...!

**అధికారుల ముందు కంటతడి పెట్టిన మణిహారిక**



అక్షర కలం/ హైదరాబాద్:

హైదరాబాద్ లోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల రాధ రియల్టర్ వెంచర్లో ఒక ప్లాట్కు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (%ూ=ూ%) క్లియరెన్స్ ఇచ్చేందుకు 10 లక్షలు లంచం డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక...4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు...వినోద్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు...వినోద్ నుండి లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మణిహారికను పట్టుకున్నారు.

## సూర్యాపేట కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

నల్గొండ, అక్షర కలం /ప్రతినిధి :

ఇటీవల హైదరాబాదులో న్యాయవాది సురేష్ బాబు మీద కొంతమంది వ్యక్తులు దాడి చేసి గాయపరచటాన్ని నిరసిస్తూ ఈరోజు సూర్యాపేట న్యాయవాదుల అసోసియేషన్ కోర్టు విధులను బహిష్కరించారు సూర్య పేట న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి లింగయ్య మాట్లాడుతూ హైదరాబాదులో న్యాయవాది బండారు సురేష్ బాబు పై జరిగిన దాడిని సూర్యాపేట న్యాయవాదుల అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల హక్కులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల పరిరక్ష చట్టాన్ని అమలు చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు ఉపాధ్యక్షులు గుంటూరు మధు పూర్వ అధ్యక్షులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ కాకి రామిరెడ్డి సీనియర్ న్యాయవాదులు రాజరికం అనంత కుమార్ తల్లమల్ల హసేన్ బాణాల విజయ్ కుమార్ దొంతర నారాయణ ఏడిండ్ల అశోక్ కట్టా సుధాకర్ వెంకటేశ్వర్లు మాంద్ర మల్లయ్య చంద్రకాంత్ కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 20న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ.....



నల్లగొండ, సెప్టెంబర్,9 (అక్షర కలం)

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కలిసి సెప్టెంబర్ 20న నల్గొండ పట్టణంలో జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి సలీం%ఎ%తెలిపారు మంగళవారం శ్రీ సుందరయ్య సెంట్రింగ్ వర్కర్స్ (సిఐటియు )పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు మూడు సంవత్సరాలకు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్వారా రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన కార్మిక శాఖ అధికారుల పోస్టులన్నీ ఖాళీగా ఉండడం ద్వారా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ నెలకు 9000 రూపాయలు ఇవ్వాలని విద్యార్థుల చదువుల కోసం స్కాలర్షిప్స్ ఇవ్వాలని అడ్డాలలో మౌలిక సదుపాయాలు కల్పించి కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందజేయాలని డిమాండ్ చేశారు ఈనెల 20న జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ కార్యదర్శి దేవరపల్లి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు చిన్నాబత్తిని జయప్రకాష్ డైరెక్టర్లు పానుగంటి నాగరాజు జక్కల సత్తయ్య పాల్గొన్నారు...

## ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని నియంత్రించాలి

**మెడికల్ మాఫియాను అరికట్టాలి...న్యూ డెమోక్రసీ,**

నల్గొండ, సెప్టెంబర్ 9, (అక్షర కలం ):

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడితోపాటు ప్రైవేట్ మెడికల్ దందా విచ్చలవిడిగా పెరిగిపోయిందని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. నలగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం శ్రామిక భవనంలో ప్రజా సంఘాల సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురై, ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తే రకరకాల టెస్టుల పేరుతో యదేచ్చగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి విచ్చలవిడి దోపిడికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు.జిల్లాలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయిందని, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్లలో ఏ పరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని, కానీ జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్లలో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవని, పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారని, ప్రైవేట్ వైద్య రంగంలో మెడికల్ మాఫియా ఆగడాలు శృతి మించుతున్నాయని, అడిగే వారు లేరని రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయని, స్కీంలు, వన్ ప్లస్ వన్ ఆఫర్లతో కొందరు వైద్యులను ప్రలోభాలకు గురి చేస్తూ ఫార్మా కంపెనీలు, వాటి ఏజెన్సీలు తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నాయని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులు తమ ఇష్టానుసారంగా మందులను డాక్టర్ రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్ నియంత్రణ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్స్, మెడికల్ షాపులపై వెంటనే చర్యలు చేపట్టాలని రెగ్యులర్గా అధికారులు పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు దాసరి నరసింహ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బండారు వెంకన్న, అంబటి నరసయ్య, కల్లూరు అయోధ్య, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్ జలసౌధ లో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



హైదరాబాద్, సెప్టెంబర్. 09 (అక్షర కలం )

ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , నల్గొండ, యాదాద్రి భువనగిరి , సూర్యాపేట జిల్లాల కలెక్టర్ లు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు , తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ" ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేయాలి . అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్న సమస్యలను అన్నింటినీ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకొని రావాలి ఇప్పటికే పనులు పూర్తి దశలో ఉన్న ప్రాజెక్టులపై కొంత నిధులు కేటాయిస్తే రైతులకు మేలు జరుగుతుంది.పుట్టగండి , నెల్లికల్ , పిలాయి పల్లి కెనాల్, ధర్మారెడ్డి కెనాల్స్ పనులలో వేగం పెంచాలి. ప్రాజెక్టుల ల్యాండ్ ఆక్వాజేషన్ , అటవీశాఖ అనుమతులు , అనేవి ప్రాజెక్టులకు ప్రధాన సమస్యగా ఉన్నవి వెంటనే ఆ సమస్యలను అధిగమించేలా అధికారులు పనిచేయాలి.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కక్షిదారులకు సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్లో ఇరు వర్గాల కక్షిదారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ నెల 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజీపడదగిన క్రిమినల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన,ఆర్థిక లావాదేవీలు, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం వుందని అన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీపడేలా అవగాహన కల్పించాలని సూచించారు.

## ఆలోచించాల్సిన విషయం.....

అక్షర కలం/ ప్రతినిధి:

మగ బిడ్డను కనాలని కోరుకునే అనేక కుటుంబాలు మనకు కనిపిస్తాయి. వారిలో కొందరు, వారి కోరికకు విరుద్ధంగా, ఆడపిల్ల పుడితే, అత్తమామల కుటుంబం బాధపడి తల్లిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించడం ప్రారంభిస్తుంది. ఆమె కేవలం బిడ్డను ప్రసవించింది. . తల్లిని అవమానించడం లేదా వేధించడం క్రూరత్వం కాదా? ఆడ శిశువు లేదా మగ శిశువు ఇద్దరూ సమానమే. కానీ కొంతమందికి ప్రాధాన్యత ఉంటుంది. కానీ ఆడ శిశువు తల్లిని వేధించడం అస్సలు న్యాయమైనది కాదు . ఇటువంటి సంఘటనలను అందరూ ఖండించాలి. సంతానం యొక్క లింగ ఎంపిక మన చేతుల్లో లేదు . ఈ సాధారణ వాస్తవాన్ని ప్రజలు ఎందుకు గ్రహించరు? మరియు అత్తమామలను అరెస్టు చేస్తారు. మనం తరచుగా ఇలాంటి సంఘటనలను చూస్తాము. మనం ఎలాంటి వ్యక్తులం? దయచేసి ఆలోచించండి. మన పరిసరాల్లో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగకుండా చూసుకోవాలి.

**కంఠం శెట్టి లక్ష్మణ్ రావు**

**విశాఖపట్నం**

అక్షరకలం

APTELRNI No. 2009/27246

## స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి......



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (అక్షర కలం) ప్రతినిధి :**

పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి జయంతి సందర్భంగా అసెంబ్లీ లాంజ్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ,డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ ముదిరాజ్, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదితరులు .

## ప్రజా కవి కాళోజి నారాయణరావు 111 వ జయంతి



**సూర్యాపేట,సెప్టెంబర్ 9 (అక్షర కలం) ప్రతినిధి :**

జిల్లా గ్రంథాలయ సంస్థ కేంద్ర గ్రంథాలయం సూర్యాపేట నందు ఈరోజు ప్రజా కవి కాళోజి నారాయణరావు 111 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ వంగవీటి రామారావు గారు వారి చిత్రపటానికి మాలాధారణ గావించినారు మరియు వారు మాట్లాడుతూ తెలంగాణ లో జరిగిన గ్రంథాలయ ఉద్యమంలో భాషా ఉద్యమంలో కీలక పాత్ర పోషించినారని అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని కాలేజీ గర్వంగా తన కవిత సారాంశాన్ని ప్రకటించుకున్నారని వీరు గాంధయ్యవాది అని మిక్కిలి సున్నిత మనస్కులని వీరికి 1992లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అందించింది అలాగే పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అంటూ వీరు పలు భాషల్లో సుప్రసిద్ధులు రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో అందవేసిన చేయి నా గొడవ అంటూ ప్రజల వైపు నిక్కచ్చిగా నిలబడి సమకాలీన సమస్యలపై కవిత్వం రాసిన ఆయన రాజ్యం మీద అక్షరాయుధాలను గురుశించి సంధించిన ప్రజా వైతాళికుడు అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ వి శ్యాంసుందర్ రెడ్డి లైబ్రరియన్ కే విజయభాస్కర్ అటెండర్ కే నిర్మల గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులర్పించిన ముఖ్యమంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ప్రజల్లో చైతన్య దీప్తిని రగిలించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని.. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళు లర్పించారు. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన మహనీయుడని



స్మరించుకున్నారు.ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎంపీలకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశంఈరోజు ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో కలిసి అల్పాహారం స్వీకరించి.. ఓటింగ్ పై దిశా నిర్దేశం చేశారు.



# "రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు"

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కూసుమంచి : "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి











అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం%-%నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం %-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. "ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం" అని మంత్రి తెలిపారు.అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి



మాట్లాడుతూ%ొ% "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. "ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."

# ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

## కాళోజి కి పలువురి ఘన నివాళులు...

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని కీర్తించిన ప్రముఖులు...

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం ఖమ్మంలో మహాకవి కాలోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి... కార్పొరేటర్లు, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్, బిజెపి, సహా ఇతర పార్టీలకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని అన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తు న్నాయని వారు గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని వారు అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని వారు అన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని వారు గుర్తు చేశారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, ఖమ్మం నగర కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు బత్తుల వసంత, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, వద్దిరాజు యువసేన నాయకులు సుంకర చిరంజీవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రామనాథం, పి శరత్, వసంత లక్ష్మి, కే పద్మ, చీర్ల కోటేశ్వరరావు, గొట్టం శ్రీనివాసరావు, బిజెపి ఖమ్మం టౌన్ నాయకులు దాసరి మధు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, చల్లా గాంధీ, ప్రవీణ్, వైకే బాబు, అశోక్, టీ యూ డబ్ల్యు జె (టీ జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, వీడియో జర్నలిస్ట్ జానపాటి ఈశ్వర ప్రసాద్, రిపోర్టర్ పిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంధం పల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్

**అక్షరకలం/పాలేరు**



తిరుమలాయపాలెం మండలం బంధంపల్లి గ్రామంలో ప్రధాన రహదారి అయినటువంటి బంధంపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ప్రజల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ మధ్యకాలంలో వర్షాలు వచ్చినప్పుడు రెండు మూడు సార్లు రహదారి కొట్టకపోయిందని వరద వచ్చినప్పుడు పూర్తిగా రహదారుల ప్రజలతో సంబంధాలు తెగిపోతున్నాయని ఇబ్బందులు పడుతున్నారని గతంలో నిర్మించిన చట్ట చాలా సంవత్సరాల క్రితం కావడం వల్ల వర్షాలకి కొట్టుకుపోతుందని ఇప్పటికైనా ప్రజల బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే నూతన బ్రిడ్జి పనులు ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు బ్రిడ్జిని సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించి పాదయాత్ర నిర్వహించారు ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ఏరియా రాకపోకలకు సహకరించి ప్రజల్ని ఆదుకోవాలని లేనియెడల ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోడి లింగయ్య శాఖ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955